




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 30 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 214 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## విమాన టిక్కెట్ల పేరుతో దోపిడీ

కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రికి నారాయణ లేఖ



➢ మిగతా 2వ పేజిలో..



## 70 ఏళ్లు పైబడ్డ వారికి

# ఆయుష్మాన్ భారత్

- పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయక పోవడంపై విచారం

**న్యూఢిల్లీ,అక్టోబర్29** (అక్షరంన్యూస్):
దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం

➢ మిగతా 2వ పేజిలో..

## దీపావళి వేడుకలు

# అయోధ్య సిద్ధం

- సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'
- లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం

**అయోధ్య, అక్టోబర్29**(అక్షరంన్యూస్)
దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని

➢ మిగతా 2వ పేజిలో..

## ఫ్యూచర్ సిటీకి

# వేగంగా కసరత్తు

- పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు
- సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు

**హైదరాబాద్, అక్టోబర్29** (అక్షరంన్యూస్)
ఫ్యూచర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా ఆర్కిటెక్ట్

➢ మిగతా 2వ పేజిలో..

## ఎనుముల కాదు..

# ఎగవేతల రేవంత్ రెడ్డి



- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- దేవుళ్లపై ఒట్లేసి..మాట తప్పితే రాష్టానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**వనపర్తి, అక్టోబర్29** (అక్షరంన్యూస్)
నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో

➢ మిగతా 2వ పేజిలో..

## 6 నుంచి సామాజిక,

# ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం..
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్29** (అక్షరంన్యూస్)
భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత

➢ మిగతా 2వ పేజిలో..

## బూతుపురాణంలో

# కెసిఆర్ కుటుంబ దిట్ట

- తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్
- దీపావళికి పూజలు చేయాలి... దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



**విశాఖపట్నం,అక్టోబర్ 29**(అక్షరంన్యూస్)
కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆర్ నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మి పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల

➢ మిగతా 2వ పేజిలో..

# దీపావళి వేడుకలు
# అయోధ్య సిద్ధం

**మొదటిపేజీ తరువాయి..** యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## విమాన టిక్కెట్ల పేరుతో దోపిడీ

### కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రికి నారాయణ లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29** : విమాన టికెట్ల ధరలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫైర్ అయ్యారు. టికెట్ ధరలకు సంబంధించి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు నారాయణ లేఖ రాశారు. విమాన ప్రయాణికులను విమాన సంస్థలు దోచుకుంటున్నాయని మండిపడ్డారు. మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కలిపిస్తే ప్రైవేట్ విమానయాన సంస్థలు అడ్డగోలుగా టికెట్ రేట్లు పెంచుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రయాణ దూరం మారనప్పుడు టికెట్ ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ప్రజలను లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోంది....

భారత్ దేశ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్లైట్ టికెట్ ధరలు నిర్ణయించాలని సూచించారు. విమానయాన టికెట్ల రేట్లపై నియంత్రణ ఉండాలన్నారు. విమానయాన శాఖ ప్రజల కోసం పని చేయాలన్నారు. విమానయాన టికెట్ల ధరలు ప్రజలకు అనుకూలంగా ఉండాలని వెల్లడించారు. కార్పొరేట్ వ్యక్తులే కాదు సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా విమానాల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. విమానయాన సంస్థలకు బాంబు బెదిరింపులు వస్తుంటే ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. సైకలాజికల్ టెర్రర్‌కు గురి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉగ్ర మూకలు రెచ్చిపోతున్నాయన్నారు. విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇంటెలిజెన్స్ వైఫల్యమంటూ విరుచుకుపడ్డారు. విమానయాన సంస్థలు టికెట్లు ధరలను నియంత్రించకపోతే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అవుతుందన్నారు. ప్రపంచంలో హంగర్ ఇండియా 112 వ స్థానంలో ఉందన్నారు. ట్రైన్‌లో కూడా వందే భారత్ పేరిట టికెట్ల రేట్లు పెంచారని నారాయణ పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, తెలంగాణ మంత్రులు

**అమరావతి, అక్టోబర్ 29** : తిరుమల, అక్టోబర్ 29: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంచి ఆ శ్రీనివాసుడిని దర్శించుకుంటారు భక్తులు. వారాంతాలు, సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. అలాగే శ్రీవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు శ్రీవారి సేవలో తరించారు. మంత్రులకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. దర్శనానంతరం శ్రీవారి లడ్డూ ప్రసాదాలను వారికి అందజేశారు. అలాగే నిర్మాత నాగ వంశీ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెండ్

**తిరుపతి, అక్టోబర్ 29** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెండ్ చేసినట్లు సోమవారం సాయంత్రం ఈవో గురుప్రసాద్ తెలిపారు. తన పదోన్నతి కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలను ఆలయానికి సమర్పించారంటూ సోమశేఖర్ గురుకుల్‌పై లాయర్ రవికుమార్ ఆరునెలల క్రితం దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఈవో వెంకటేశుకు తప్పుడు ధ్రువపత్రాల విషయాన్ని పరిశీలించి నివేదికను అందించాలని దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఆలయంలో దేవదాయ శాఖ అధికారులు సోదాలు నిర్వహించగా ఆయన ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు తప్పుడు పత్రాలని తేలింది. అయితే సోమశేఖర్ గురుకుల్‌కు అప్పటి ఆలయ ధర్మకర్తల మండలి అండ ఉండడంతో ఈవో ఏం చేయలేకపోయారు. ఈ విషయంపై లాయర్ రవికుమార్ కోర్టులో దావా వేశారు. ఈ నేపథ్యంలో ఈవోగా వచ్చిన గురుప్రసాద్ దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు నెల క్రితం ధ్రువీకరణ పత్రాలపై నివేదిక పంపించారు. దీంతో ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్‌గురుకుల్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆలయ ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడిగా ఎస్.ఎస్. గణేష్ గురుకుల్‌ను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆరురోజులు తరువాత మెరుగుపడిన గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29** : దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

**మొదటిపేజీ తరువాయి..** ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు. గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

# బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట

**మొదటిపేజీ తరువాయి..** పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

**మొదటిపేజీ తరువాయి..** ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు.వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

**మొదటిపేజీ తరువాయి..** ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్రంలోనే హుస్నాబాద్ కు గుర్తింపు తెచ్చింది మంత్రి పొన్నం

- అభివృద్ధి లో ముందుకు దూసుకెళ్తున్న చిగురుమామిడి మండలం
- చిగురుమామిడి మండలం పై సవతి తల్లి ప్రేమ చూపిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి



కరీంనగర్/ చిగురుమామిడి/అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)

పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో హుస్నాబాద్ వందల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న మంత్రి పొన్నంపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ విమర్శించడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిగురు మామిడి పర్యటనకు వచ్చి మంత్రి పొన్నంను విమర్శించిన సందర్భంగా...మంగళవారం చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన సతీష్ కుమార్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...గౌరవెల్లి భూ నిర్వాసితులకు ఎకరాకు రూ. 30 లక్షల పరిహారం ఇస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ అనలేదని... అనని మాటను అన్నట్లు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంత్రి పొన్నంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవాన్ని వారికి న్యాయం చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నాడని తెలిపారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చిగురుమామిడి మండలంపై వొడితెల సతీష్ కుమార్ సవతి తల్లి ప్రేమ చూపాడని విమర్శించారు. సతీష్ కుమార్ 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని మంత్రి పొన్నం ప్రభాకర్ 10 నెలల కాలంలో చిగురుమామిడి మండలాన్ని అభివృద్ధి పరిచాడని అన్నారు. దానిలో భాగంగా మండలానికి సబ్ స్టేషన్, నూతన రహదారులు నిర్మాణం, గ్రామ గ్రామాన ఓపెన్ జిమ్ములు, మత్స్యకారులకు సంక్షేమం కోసం ఉచిత చేపల పంపిణీ, గౌడ్ అన్నలకు సేఫ్టీ మోకులు ఇలా అనేకం చేశారన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పైన తక్షణమే స్పందిస్తున్న మంత్రిని విమర్శించడం సతీష్ కుమార్ లాంటి వ్యక్తికి తగదన్నారు .రైతులు ఎవరు అధైర్య పడవద్దని చివరి గింజ కూడా ప్రభుత్వమే కొంటుందన్నారు. గతంలో తాలూ, తరుగు పేరిట రైతులను నిండా ముంచారని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్ అంటే రైతు, రైతు అంటే కాంగ్రెస్ అని పేర్కొన్నారు. హుస్నాబాద్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం మానుకొని... ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, తాజా మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, ఓరుగంటి భారతీదేవి, మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్, నునుగొప్పుల ఐలయ్య, గందె రాజయ్య, గందె రాజు, బట్టు శ్రీనివాస్ , జీల శ్రీకాంత్, కొమ్ము సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌పాల్ ఏర్పాటు...దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతి

అక్టోబర్ 29 ( అక్షరం న్యూస్)

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు.

దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరిగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శక తను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్ధత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మీ సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతట అవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదేశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు

పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

# శిలాజ ఇంధనాలతో పెనుముప్పు

## గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణం

## ఆందోళనకరంగా ఢిల్లీ వాతావరణ కాలుష్యం

న్యూఢిల్లీ,అక్టోబర్29 అక్షరం న్యూస్)

శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మందిప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. దీనికి సంబంధించిన విపరీత పరిణామాల కారణంగా అనేక రకాల నస్టాలరు చవిచూస్తున్నాం. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఓ నివేదిక ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి పలు సంస్థలకు చెందిన నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు. శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది.

మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గుతందని అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ అధికారులు అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ ? 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

## మంత్రి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్



కరీంనగర్/చిగురుమామిడి/ అక్టోబర్ 29 ( అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలంలోని సుందరగిరి,బొమ్మనపల్లి,ఉల్లంపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ గ్రామాల ప్రజలు వ్యవసాయ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,విద్యుత్ శాఖ అధికారులకు సమస్యను ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి విద్యుత్ సమస్య చెప్పగానే సుందరగిరి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరుకు స్పందించి అధికారులతో మాట్లాడి సుందరగిరిలో సబ్ స్టేషన్ మంజూరు చేయించినందుకు,సుందరగిరి బంజేరుపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన యాంటీ నార్కోటిక్స్ సదస్సు..



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 29( అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలో మంగళవారం జరిగిన యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించాలని, తోటి విద్యార్థులను జాగృత పరచడంలో సహాకరించటం ద్వారా దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన తెలిపారు.తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారి ఆధ్యర్యంలో జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలిస్ నార్కోటిక్స్ విభాగము మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడుక వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని మరియు ఉజ్వల భవిష్యత్తుని కోల్పో తున్నారని, నార్కోటిక్స్ గా పరిగణించబడే డ్రగు, వాటి పర్యవసానాలు, భాదితులు మరియు వ్యాపారులపై చట్టప్రకారమైన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" యన్. శ్రీనివాసరావు, డా" జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు డా" కె. అమిత్ బింధాజ్, డా" టి, చరణ్ సింగ్, డా" కె. స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన ఏఈఓ లను వీధుల్లోకి తీసుకోవాలి...



పూర్తి జీతాలు అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ..

రైతు వేదికలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఈవోలు.

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29( అక్షరంన్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ సర్వే చేయడం లేదు అనే నెపంతో రైతు బీమాను కారణంగా చూపించి ఏఈఒస్ ది

ఏమీ తప్పు లేకపోయినా వ్యవసాయ శాఖ డైరెక్టర్ 80 మంది ఏఈఓ లను ఆకారణంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఈఓ ల జేఏసీ తో వ్యవసాయ శాఖ డైరెక్టర్ జరిపిన చర్చల్లో భాగంగా సస్పెండ్ చేసిన ఎఈఓస్ లను తిరిగి విధుల్లోకి తీసుకుంటాము అని, వారికి పూర్తి జీతాలు చేస్తాము అని, డిజిటల్ క్రాఫ్ సర్వే ఉన్న సమస్యలను ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపి,మీరు డిజిటల్ క్రాఫ్ సర్వే నీ మూడు రోజులు చేసి నా దగ్గరకు రండి అని తెలిపారు. డైరెక్టర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ మంగళవారం వరకు కూడా డిజిటల్ క్రాఫ్ సర్వే చేశారు. మంగళవారం వరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఇచ్చిన హామీలలోఎటువంటి ఒక్క హామీని కూడా అమలు పరచకుండా ఎఈఓస్ లను ఇబ్బంది పెడుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎఈఓస్ లు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేశారు. ఈ భాగంగా సస్పెండ్ చేసిన ఏఈఓ లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని..

వారికి పూర్తి జీతాలు చెయ్యాలని వారికి సంఘీభావంగా తల్లాడ రైతు వేదికలలో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు నల్ల బ్యాడ్జీలను ధరించి మీటింగ్ అయ్యేంతవరకు నేల మీద కూర్చొని నిరసన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఎఈఓస్ లు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో రైతు నేస్తం ..

- **వీడియో కాన్ఫరెన్స్ లో మీటింగ్ అయ్యేంతవరకు....నల్ల బ్యాడ్జీలతో నేలపై కూర్చొని నిరసన తెలిపిన ఏఈవోలు....**
- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఏఈవల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన... జిల్లా విస్తరణ అధికారులు**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

డిజిటల్ క్రాప్ సర్వేలో కొన్ని రోజులుగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై, అలాగే డిజిటల్ క్రాప్ సర్వే చేయట్లేదు అనే నేపంతో రైతు బీమా అనే విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా 80 మంది ఏఈఓ ఎస్ నీ అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఈ రెండు విషయాల పై ఈనెల 23 వ తారీఖున వ్యవసాయ కమిషనరేట్ నందు వ్యవసాయ డైరెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల రాష్ట్ర కమిటీతో జరిగిన సమావేశంలో చర్చలలో భాగంగా సస్పెండ్ ఏఈఓ లను వెంటనే రీవోక్ చేయాలని అలాగే వారికి అందరితోపాటు రెగ్యులర్ శాలరీ చేయాలని అలాగే డిజిటల్ క్రాఫ్ సర్వేలో ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేపట్టుటకు కావలసిన తాత్కాలిక సిబ్బందిని నియమించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరారు. పై అన్ని విషయాలకి వ్యవసాయ డైరెక్టర్ ఒప్పుకొని మీరు మూడు రోజులు సర్వే చేసి మా దగ్గరకు రండి మిగతా అన్ని విషయాల్ని పరిష్కరిస్తా అని ఆమోదం తెలపడం జరిగిందని చెప్పారు.అదేవిధంగా డైరెక్టర్ ఆదేశాల మేరకు 24వ తారీఖు నుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వే చేశారు.కానీ మంగళవారం వరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ చెప్పిన విధంగా ఏ ఒక్క హామీని క్షేత్రస్థాయిలో అమలు పరచలేదు సస్పెండ్ అయిన ఏఈఓ నీ వెనక్కి తీసుకోలేదు వారికి కొన్ని రోజులు మాత్రమే శాలరీ చేయడం జరిగింది. దీనిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగాఏఈఓ లను అందరూ సస్పెండ్ అయిన ఏఈఓ నీ వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులున ఎత్తివేయాలని ఈరోజు రైతు వేదికల్లో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్లో నల్ల బ్యాడ్జీలు ధరించి కింద కూర్చొని మీటింగ్ అంతా అటెండ్ అయ్యి నిరసన తెలియజేశారు.అలాగే ఈరోజు ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ని కలిసి వారికి సమస్యలను వివరించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో అన్ని రాష్ట్రాల్లో అమలు పరుస్తున్న విధానాన్ని మన రాష్ట్రాల్లో కూడా అమలుపరచాలని తెలియజేశారు .అలాగే రాష్ట్రవ్యాప్తంగా సస్పెండ్ అయిన ఏఈఓ నీ సస్పెన్షన్ ఎత్తివేయాలని వారి జీతభత్యాలను పూర్తిగా చేయాలని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి, నేను ఒకసారి ఉన్నత అధికారులతో మాట్లాడతాను అని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధ్యక్షు, కార్యదర్శులు షేక్ నాగుల్ మీరా, శ్రీకాంత్, బాలకృష్ణ, హిందూ భవాని, లిఖిత, అయేష, సుష్మ, జిష్ణు ,వంశీ, శివ, గురుమూర్తి పాల్గొన్నారు

## బోరు మోటార్ల రిపేరుకు మోక్షం ఎప్పుడో...?



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 29(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో శివాజి స్టార్చ్ సమీపంలో బోర్.మరియు మరో బోర్ మోటార్ కాలిపోయిన ఏడాది గడిచిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.మిషన్ భగీరథ నీళ్లుసరి పడరాకపోవడంతో పుష్కలంగా నీళ్ల బోర్లు ఉన్నప్పటికీ లక్షలు వెచ్చించి వేసిన బోర్లను మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు పలు కాలనీలోకి త్రాగునీరు రాక ఇబ్బందులు గురి అవుతున్న పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడం గమన్హారం.ఉదయం లేస్తే నీటితో ప్రజలు అవస్థలుపడుతున్న అధికార యత్రాంగం పట్టించుకోకపోవడంపై విమర్శలు వేలువెత్తుతున్నాయి.

## రక్తదానం శిభిరాన్ని ప్రారంభించిన..పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**రక్తదానం చేసిన వారందరికీ సర్టిఫికేట్లను అందజేసిన ..పోలీస్ కమిషనర్..**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని నేలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిభిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్యతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 735 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాదరావు , రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ, ఎస్సై పాల్గొన్నారు.

# రాష్ట్ర రిజిస్టర్ కో- ఆపరేటివ్ సొసైటి కి ఫిర్యాదు..






- **కల్లూరు సొసైటి పై 51 ఎంక్వయిరీ వేయాలి..**
- **సొసైటీ అక్రమాలపై విచారణ ఎది..**
- **అడ్డుకున్న అక్రమార్కులు వంత పాడుతున్న అధికారులు....**
- **మౌనం వెనుక అధికారుల మతలబు ఏమిటి..**

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

కల్లూరు :-న్యాయం కోసం అధికారుల గుమ్మం తొక్కిన బాధితులు మీరు వార్తలు రాస్తారు మేము మూటలు కురిపిస్తాం మమ్ములను ఎవరు ఏమి చేయలేరంటున్నా ప్రబుద్ధులు తగ్గేది లేదంటున్న అక్రమార్కులు పర్మనెంట్ ఉద్యోగం రాకుండా అడ్డుకున్నారు 2021 జీవో 41 ప్రకారం జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలలో భర్తి చేసిన ఉద్యోగాలు మాత్రం మాకు రాకుండా అన్యాయం చేశారు సుమారు 12 లక్షలు ధాన్యం కొనుగోలు కమిషన్ అవినీతి అక్రమాలపై కల్లూరు లో ఎక్కడ చూసినా ఏ మూలన చూసినా ఇదే చర్చ ఇంత బహిరంగంగా మండలంలో పలు ఆరోపణలు గుప్పుమంటున్నా ఇప్పటివరకు చర్యలు శూన్యము కావడంతో ప్రజలకు ఈ ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం పొంచి ఉంది సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ న్యాయం కోసం అన్నింటికీ తెగించి కడుపు మండిన బాధితులు కదం తొక్కారు... ఇకనైనా అధికారులు మేల్కొంటారా... అక్రమార్కులు ఇచ్చే మూటలు తీసుకొని అన్యాయాన్ని మూట గట్టుకుంటారా తేల్చాసింది బాసులే....! మండల పరిధిలోని కల్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘంలో 51 ఎంక్వయిరీ జరిగితేనే అవినీతి,అక్రమాలుపెద్ద మొత్తంలో బయటపడే పరిస్థితి ఉంది.గత సంవత్సరం కాలముగా సొసైటీలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని తమ గోడు వెళ్లగ్రకుకున్న కనీసం ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఐదు సంవత్సరాలు అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన తోట ప్రవీణ్ ఆవేదన. ఉన్న ఉద్యోగం నుండి వెళ్లిపోయేటట్టు ఎన్నో ఇబ్బందులు పెట్టి వచ్చే ఉద్యోగం రాకుండా అడ్డుపడి రావాల్సిన కమిషన్ డబ్బులు ఇవ్వకుండా కార్యాలయంలో గోడ్డు చాకిరి చేయించుకొని ఇబ్బందులు గురి చేసినారని నెత్తి నోరు కొట్టుకున్న ఏ ఒక్కరూ కనికరించరారేయని కన్నీరు మున్నేరుగా విలపించాడు.తమ బాధలు పట్టించుకుని తీర్చే నాధుడు లేడా అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు ఇంత జరిగినా పలు పత్రికలో కథనాలు వచ్చిన ఏ ప్రజా ప్రతినిధి ఏ అధికారి కన్నెత్తి చూడకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అక్రమార్కులకు వంత పాడుతున్న పరిస్థితి దారుణంగా ఉందని బోరున ఏడ్చాడు.అవినీతి అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించిన ప్రవీణ్ అధికారులు కనికరించకపోతారా నాకు ఉద్యోగం రాకుండా పోతుందా అని ఆశతో మళ్లీ అధికారుల గుమ్మం ఎక్కాడు.తప్పుడు పత్రాలతో ఖమ్మం జిల్లాలోని కల్లూరు సహకార పరపతి సంఘం సీఈవో గా చలామణి అవుతున్న బీరవల్లి శ్రీనివాసరావు పై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారికి ఫిర్యాదు చేశాడు.02/02/2019 నుండి 05/01/2024 వరకు డైలీ వేజ్ రూపేనా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించానని తెలిపారు.కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈఓ గా ఉన్న బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గా ఉండి సదరు సంఘమునందు స్టాఫ్ అసిస్టెంట్గా 06/04/2006న విధులలో జాయిన్ అయ్యానని అందువలననే 2022లో అప్పటి సంఘ సీఈవో రిటైర్మెంట్ అవ్వటం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకే సీఈఓ గా ఎన్నుకోబడినానని ఆయన తెలిపి ఉన్నారు. ఉద్దేశపూర్వకంగా పాలకవర్గాన్ని కూడా అతను స్టాఫ్ అసిస్టెంట్ అని నమ్మించారు. కానీ అతను సంఘములో సబ్ స్టాఫ్ గా మాత్రమే ఉద్యోగంలో 06/04/2006న విధులలో జాయిన్ అయినాడు. గత నాలుగు సంవత్సరము నుండి పాడి కమిషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లుగా చూపించారు. కమిషన్ గురించి పలుమార్లు సంబంధిత సీఈఓ ను సంప్రదించగా ఎటువంటి సమాధానం లేకపోగా నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో పైసా కూడా ఇవ్వనని చెప్పి బెదిరిస్తూ మానసికంగా శోభ పెడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఖమ్మం డిసిఓ గారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కమిషన్ గురించి అడిగిన రోజు నుండి నన్ను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడం వలన అట్టి ఒత్తుడిలకు తట్టుకోలేక నా అంతట నేనుగా విధులు నుండి వైదొలిగినాను. ధాన్యం కొనుగోలు పై వచ్చిన కమిషన్ సుమారు 12 లక్షల రూపాయలను కూడా నొక్కేశారు. సబ్ స్టాఫ్ గా ఉన్న వ్యక్తికి, స్టాఫ్ అసిస్టెంట్గా ఉన్న వ్యక్తిని కాదని సీఈవో గా అధికారం ఇచ్చుట వలన ఆయన మమ్ములను బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో ఉన్నది. సంఘం నందు ఆయన అనేక అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేయుచున్నాడు.ఇట్టి విషయము గతంలో అనేక దినపత్రికలలో ప్రచురించబడిన సందర్భంలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. సంఘములో అనేక అక్రమాలు జరుగుతున్నాయని గతంలో సాక్షాత్తు సంఘం డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి, సంబంధిత డీసివో ఖమ్మం వారికి పలుమార్లు ఫిర్యాదు కూడా చేశారని సదరు ఫిర్యాదులో భాగంగా 05/02/2024న కల్లూరు సొసైటి నందు విచారణ జరిగిందని చెప్పారు. విచారణ సమయంలో సాక్షాత్ సంఘ సీఈవోగా చలామణి అవుతున్న బీరవెల్లి శ్రీనివాసరావు 06/04/2006న సంఘం నందు కార్యవర్గ తీర్మానం ప్రకారం క్లర్కుగా జాయిన్ అయ్యానని లిఖితపూర్వకంగా తెలిపి అధికారులను బురిడీ కొట్టించాడు.గతంలో సీఈవోగా పనిచేసి పదవి విరమణ పొందిన ఎం.వి.ఆర్.బి చారి ప్రస్తుతం సీఈఓ గా చలామని అవుతున్న శ్రీనివాసరావు యొక్క సర్వీస్ రికార్డ్ రాయటం జరిగింది. కానీ ప్రస్తుతం అట్టి రికార్డు కూడా వేరే వాళ్ళు రాసినట్లుగా తారుమారు చేసినట్లు,గత కొద్దిరోజులుగా ఇట్టి విషయం కూడా పలు పత్రికలలో వచ్చిన అధికారులు ఎవరూ దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని,సదరు వ్యక్తి కేవలం సబ్ స్టాఫ్ మాత్రమే అని స్టాఫ్ అసిస్టెంట్ కాదు అని తెలియజేసే సంఘం యొక్క ఆడిట్ రిపోర్ట్ 2022 కంటే ముందు బ్యాంకు వారు చేసే క్వార్టర్లీ ఇన్స్పెక్షన్ అన్ని పరిశీలించి అక్రమంగా సీఈవో చలామణి అవుతున్న సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని, మేము పడ్డ కష్టానికి మాకు రావలసిన ధాన్యం కొనుగోలు కమిషన్ మాకు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఖమ్మం వారికి, జిల్లా సహకార అధికారి వారికి ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు.

కోస మెరుపు ఏమిటంటేలి 2019-2020లో కల్లూరు సొసైటీలో సబ్ స్టాఫ్ గా బి శ్రీనివాసరావు పనిచేస్తుండగా 2020-2021నుండి2021-2022 లో అధికారులు ఇచ్చిన రెండు సంవత్సరముల ఆడిట్ రిపోర్ట్ లో వెకెంట్ చూపించలేదు. ఎందుకంటే ఆయన బాగోతం బయటపడుతుందని2022-2023లో మాత్రమే అధికారులు ఆడిట్ రిపోర్టులో వెకెంట్ ఉన్నట్లు చూపించారు.సొసైటీ పుట్టిన నాటినుండి సబ్ స్టాఫ్ లేదా రెండు సంవత్సరాలు సబ్ స్టాఫ్ ఎందుకు చూపించలేదు కారణం ఏంటి అన్న విషయాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు నిజాలు బయటికి వచ్చే అవకాశం ఉంది.

ఇంతటి అవినీతి అక్రమాలకు పాల్పడినా... అధికారులు మౌనం దాల్చడం వెనుక వున్న రహస్య%శీ% ఏమిటన్నది ఎవరికి అంతు చిక్కని ప్రశ్నలా మిగిలింది. జరిగిన అవినీతి అక్రమాలు బయట పడాలంటే కల్లూరు సొసైటీ పై 51 ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నారు.

## వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం/ వైరా అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల కు చెందిన పల్లేకంటి వెంకన్న 50 సం .అనారోగ్యము తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పరీకపల్లి శ్రీను వెంకన్న నివాసానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న నిరుపేద కుటుంబం ఆయన మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి కొంత ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో పల్లేకంతి నరేష్ దేగల కిరణ్ తిరుపతి రావు నవీన్ కార్తిక్ అశోక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రమంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి..





ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తల్లాడ మండలం రామానుజవరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేత శీలం కోటారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కోటారెడ్డిని ఆప్యాయంగా హత్తుకొని స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు చర్చించుకున్నారు. రామానుజవరం గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఆయన తీర్చిదిద్దిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి,

### ఈసర్వేదేశానికే మోడల్ గా నిలుస్తుంది, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,
### మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 29 ( అక్షరం న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మల్లు బట్టి విక్రమార్క, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర మంత్రులు, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు, మంగళవారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు నిర్వహిస్తున్న సర్వే దేశ చరిత్రలో నిలిచే విధంగా, దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ సర్వే దేశానికే ఆదర్శం కాబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు.
రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.అత్యంత ప్రతిష్టాత్మకంగా సేకరిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజల నుంచి సేకరించిన ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయించేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ అధికారులను నియమిందాలని మంత్రి సూచిందారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి జరగాలనే లక్ష్యంతోనే పేద ప్రజల వివరాలను సేకరిస్తున్నారని, వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలు అధికారులు అత్యంత జాగ్రత్తగా పొందుపరచాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు అధికారులకు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్యా ఉద్యోగ వివరాల స్థితిగతులను కుటుంబ యజమాని అందించిన వివరాల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మండల స్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను ఈరోజు నిర్వహించడం జరిగిందని, జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ కు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిగా జిల్లాస్థాయి అదికారిని నియమించడం జరిగిందని శాంతి కుమారి తెలిపారు.



## వినతి పత్రం అందజేసిన పంచాయతి కార్యదర్శులు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబరు 29, అక్షరం న్యూస్.**
దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రోజు సుల్తానాబాద్ మండలం కార్యదర్శులు ఎం.పీ.డీ.వో దివ్యదర్శన్ రావుకు వినతి పత్రం అందచేసారు. ఔట్ సోర్సింగ్ విధానం రద్దు పరుస్తూ, కార్యదర్శులుగా 4 సంవత్సరాల కాలం పూర్తి చేసుకుని క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలంలో పరిగణిస్తూ జీ.వో జారీ చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, నిధులు వెంటనే విడుదల చేయాలని తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు కంకణాల రాజేష్, వినోద్, సాగర్, రవీందర్ రెడ్డి, రణధీర్, రమేష్, మంగ రెడ్డి, సౌమ్య, రాధ, మౌనిక పాల్గొన్నారు.

## 24 గ్రామపంచాయతీలో 1780195 రూపాయలు రికవరీ



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని 1లక్ష 20వే మొక్కలు నాటినట్లు రికార్డులు నమోదు చేశారు 24 గ్రామపంచాయతీలో సుమార్ 2300 మొక్కలు ఉన్నట్లు తనికి లలో వెల్లడించారు ఉపాధి హామీ పనికి రాకున్నా వచ్చినట్టుగా రికార్డులు చేసి డబ్బులు డ్రా చేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 24 గ్రామ పంచాయతీలలో 2022-2023 సంవత్సరం 14వ విడత సామజిక తనిఖీల్లో అధికారులు తప్పు తడాకనా నమోదు చేశారు అట్టి వాటిని గ్రామ పంచాయితీలా వారీగా తనిఖీలు నిర్వహించగా సుమారు 1780195 రూపాయలు అవినీతి జరిగిందని వాటిని రికవర్ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు

ముష్మీ.... 75075రూ
పెగడపల్లి.. 159353రూ
కార్లయి... 57282రూ
గోవిందపురం...... 28215రూ
ఓటాయి...... 11263రూ
మొండ్రాయి గూడెం... 32168రూ
దుర్గారామ్...... 18488రూ
ఎదుల పెల్లి .. 140852రూ
ఎంచగూడెం.. 69704రూ
రామన్నగూడ తండా....... 11637రూ
బత్తుల పెల్లి.. 7275రూ
తటువారి వేంపల్లి.. 177106రూ
గుంజేడు..... 28158రూ
సాదిరెడ్డిపల్లి........ 6742రూ
చెరువుముందు తండా..... 20279రూ
రేన్య తండా.. 65955రూ
కోనాపురం.. 50282రూ
వేలుబెల్లి.. 297212రూ గోపాలపురం.. 47056రూ
జంగవ్వనిగూడెం.......11965రూ
పోగుల్లపల్లి.. 12449రూ
కొత్తపల్లి.. 155123రూ
గుండం.. 17514రూ
కొత్తగూడ.. 289042రూ. అవినీతి జరిగిందని సామాజిక తనిఖీలలో అధికారులు వెల్లడించారు
రికవరీ చేయాల్సి వస్తుందని ....
సామజిక తనిఖీల్లో ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శి ta.. fa ల వద్ద నుండి రికవరీ చేయాలని drda శాంత కుమారి ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో చెట్లు నాటాలి మరియు మాస్టర్ ల పై సంతకాలు ఉండాలి డబుల్ పేమెంట్ లు రికవరీ చేయని పక్షంలో విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో apdpd మధుసూదన్ రావు
అంబుర్స్ మెన్ dvc srp కొమురయ్య పంచాయత్ కార్యదర్శులు ఉపాధి అధికారులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ / అక్టోబర్ 28 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
జుక్కల్ ఎమ్మెల్యే తోటి లక్ష్మి కాంతారావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణి చేశారు. మంగళవారం రోజున నియోజక వర్గంలోని ఆయా మండలాలకు సంబందించిన సి ఏం రిలీఫ్ ఫండు ఆయా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో పంపిణి చేయడం జరిగింది. నియోజక వర్గం లోని మండలాలు మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, పెద్దక్ కొడపగల్, పిట్లం, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాలకు సంబందించిన 165 మంది కు సి.ఏం. రిలీఫ్ ఫండు చెక్కులు లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే కాంతారావు కు చెక్కులు అందుకున్న బాధితులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ నియోజక వర్గంలో 165 మందికి అన రోగ్యం కారణంగా ప్రవేటు ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవాల కోసం చేసినటువంటి ఖర్చులలో ముఖ్యమంత్రి సహాయ నిది రిలీఫ్ ఫండు ద్వారా మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



నియోజక వర్గంలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యాలతో ఉండాలని కోరారు. ఆకరణంగా ఆరోగ్యం క్షిణించి ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం డబ్బులు లేక ఇతర వ్యక్తుల ద్వారా అప్పులు చేసి మెరుగైన ఆరోగ్యం కొరకు ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స కొరకు డబ్బులు ఖర్చుచేయడం జరుగుతుంది. అలాంటి పేద వారికి మెరుగైన వైద్యం కొరకు చేసుకున్నటువంటి అప్పులాబీలా నుండి బయటకు రావడానికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వారికి చెక్కుల రూపంలో ఆర్థిక భారం తగ్గడానికి ఈ సంక్షేమ నిది పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత ముఖ్యమంత్రి సహాయ నిది అప్లై చేసుకున్న వారికి మంజూరైనా చెక్కులు ఎమ్మెల్యే కాంతారావు ద్వారా పంపిణి చేశారు. జుక్కల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కు రాని వారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు అందజేశారు. చెక్కుల పంపిణి కార్యక్రమం లో నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డుకు రఘునాథపల్లి మండల మహిళ సమాఖ్య ఎంపిక




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 29:**
జాతీయ స్థాయి సౌత్ జోన్లో ఉత్తమ సమాఖ్య అవార్డుకు రఘునాథపల్లి నవభారతి మండల సమాఖ్య ఎంపికయింది. మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు గత 22 సవత్సరాల నుండి అం కిత భావంతో కృషి చేస్తున్న రఘునాథపల్లి నవభారతి మండల సమాఖ్యకు జాతీయ స్థాయి సౌత్ జోన్లో ఉత్తమ అవార్డుతో ప్రథమ బహుమతికి ఎంపికయింది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సమాఖ్య చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను గు ర్తించిన అధికారులు మండల సమాఖ్యను అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపిక కావడానికి కృషి చేసిన ఏపిఎం కడారి సారయ్య, సీసీలు రీనావతి, సంపత్, ఎల్లస్వామి తదితరులను అధికారులతో పాటు పలువురు అభినందించారు

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

### సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ అక్టోబర్-29/ అక్షరం న్యూస్ /**
ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామ పంచాయితీలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా ముసలమడుగు గ్రామ పంచాయితీలో రూ. 10లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పాయం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ఏఈఓ ల నిరసన



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 29 అక్షరం న్యూస్‌బీ**
పెద్దపల్లి మండలం లోని రాఘవాపూర్ రైతు వేదిక లో రైతు నేస్తం - వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో మండలం లోని ఏ ఈ ఓలందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నేల పై కూర్చొని నిరసన తెలియజేసారు.కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయిన %ణజూ% సర్వే మిగితా 11 రాష్ట్రాల ల లోగా మన రాష్ట్రం లో కూడా ప్రైవేటు ఏజెన్సీ కి ఇచ్చి 1000 ఎకరాల కు ఒక వ్యక్తి నీ మించకుండా చేయాల్సి ఉంది, అందుకు గాను ప్రతి ఫారం కు నిధులు కూడా వచ్చాయి , ఇవే నిధులను మిగితా 11 రాష్ట్రాల ప్రైవేటు ఏజెన్సీ లకు ఇచ్చి చెపిస్తున్నాయి .కానీ ఇందుకు భిన్నంగా మన రాష్ట్ర వ్యవసాయ శాఖ లో లో ఈ పని నీ ఇదివరకే వివిధ పథకాలు , శాఖ పరమైన విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులను లతో చెపించడాన్ని పై అధికారుల , ప్రజా ప్రతినిధుల దృష్టి కి తీసుకెళ్తున్న తరుణం లో ఈ %ణజూ% సర్వే కే సంబంధం లేని రైతు భీమా పథకాన్ని బూచి గా పెడుతూ రాష్ట్రం లో అమాయకులైన 165 మంది ని సస్పెండ్ చేయడం జరిగింది.ఇట్టి నకిలీ సస్పెన్షన్స్ ను రద్దు చేయాలి అని బుదవారం (23 అక్టోబర్) నాడు సాయంత్రం లోగా సస్పెన్షన్ రద్దు చేస్తామని ఇప్పటి వరకు కూడా రద్దు చేయలేదు.ఈ విధానాలను నిరసిస్తూ అలాగే వెంటనే సస్పెన్షన్స్ రద్దు చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది.మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు కేవలం మా పై పెరుగుతున్న పని బారం కు మాత్రమే వ్యతిరేకం.

## ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి.....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి**

**కుటుంబాల సామాజిక,ఆర్థిక, విద్యా స్థాయి వివరాల నిర్ధారణ**

**పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి**

**ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -29 అక్షరం న్యూస్**

కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేడేలు,పీహెచ్డీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు

**-ఓసీపీ-2 ఎంవీ డ్రైవర్ ఆవేదన**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్:**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 లో తనకు ప్లేడేలు పీహెచ్డీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, వివరాలు అడిగితే తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఎంవీ డ్రైవర్ మల్క.వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తంచేశారు. తేదీ:13 ఆగస్టు 2024, రోజున డైరెక్టర్ (పా)కు గ్రీవెన్స్ డే రోజు ఆర్జీ-3 లో 2 నెంబర్ తో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.కానీ జరిగిన అక్రమాలను,దాచిపెట్టుచున్నారు.నన్ను తప్పుదారి పట్టించుచున్నారు.కావున పై ఇట్టి విషయంపై ఓసీపీ -2 మేనేజర్ కు తేదీ:01 అక్టోబర్ 2024 రోజున మరొకసారి రుజువులతో సహా దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు వరకు నేను అడిగిన తేదీ:14 జనవరి 2024న ప్లేడే ఉండగా, తాను డ్యూటీ చేసిన ఆబ్సెంట్ పెట్టిన ప్లే డే మాస్టర్ తో పాటుగా, జనవరి నెల నుండి మొదలుకొని సెప్టెంబర్ 30 వరకు నాకు రావలసిన ప్లేడేలు ఒక నెలకి 75 శాతం ,పీహెచ్డీలు 50 శాతం నాకు ఇప్పటివరకు, కుట్రపూరితంగా ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు ఇంజినీర్ పంజాల రమేష్ పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇట్టి విషయంపై ఓసీపీ-2 కాలరీ మేనేజర్, జనరల్ మేనేజర్ కు వివిధ తేదీలలో పలుమార్లు నేను దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. కానీ పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను మేనేజర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కావున పైన పేర్కొనబడిన ఇట్టి విషయంపై విచారణ జరుపగలరని ఆర్జీ-3 జీఎం ను కోరడం జరిగింది.

## అవొపా వారి చే విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ...!

**డాక్టర్ ఆనంద రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.**




**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, అక్టోబర్ - 29 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం కోనాయిపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రోజున అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో దాతలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో 40 మంది విద్యార్థులకు సుమారు 50 వేల రూపాయలు విలువైన క్రీడా దుస్తులు,షూస్, టై, బెల్ట్,ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆనంద రెడ్డి విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి రేష్మ ,13 వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమీద లావణ్య శ్రీనివాస్, అవొపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ, ఉపాధ్యాయులు ప్రసాద్ లక్ష్మణ్ శ్రీనివాస్ రామస్వామి నీరజ కవిత రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాణాల సదానందం మాట్లాడుతూ దీపావళి కానుక గా విద్యార్థులకు క్రీడా దుస్తులు మరియు ఇతర వస్తువులు ఇచ్చిన దాతలకు ఉపాధ్యాయులకు, ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన వేములవాడ అవొపా వేములవాడయూనిట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తోనే : మదర్ థెరెస్సా

### ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన సదస్సు



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 అక్షరం న్యూస్**

మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఇందులో భాగంగా రిసోర్స్ పర్సన్ మహమ్మద్ కాజా మాట్లాడుతూ భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి వాటికి సంబంధించిన మెలకువలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మరియు డైరెక్టర్ నవత టాస్క్ టీం వారికి మరియు స్వేచ్ఛ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతినిత్యం వివిధ నూతన ఆవిష్కరణలపై సమావేశాలు మరియు సదస్సులు నిర్వహించుతూ విద్యార్థులను చైతన్యపరచుతున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు మరియు వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -29 అక్షరం న్యూస్బీ**

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న డి.వేణు ను పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

### షార్ట్ సర్క్యూట్ వల్ల చెలరిగిన మంటల్లో ఊపిరాడక తల్లి కూతుర్ల మృతి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్: షార్ట్ సర్క్యూట్ వల్ల చెలరిగిన మంటల్లో ఊపిరాడక తల్లి కూతుర్లు మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో సోమవారం జరిగింది. మంగళవారం గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ముతురాలుల తమ్ముడు కొడుకు తెలిపిన వివరాల ప్రకారం, రామగిరి మండంలోనీ రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లోని ఒక గృహంలో గల ఒక గదిలో అద్దెకు ఉంటున్నా కనకయ్య - కొమురక్క దంపతులు సెంటినరికాలనీలోనీ పలు హోటల్లలో పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ములకలపల్లి గ్రామానికి చెందిన పోచమ్మ తన కూతురు కొమురక్క ఉంటున్నా ఇంటికి వచ్చి ఇద్దరు రాత్రి నిద్రకు ఉపక్రమించగా, రాత్రి 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గది ముఖ ద్వారం దగ్గర ఏర్పాటు చేసుకున్న కూలర్లో మంటలు చెలరేగగా, వారిద్దరూ బయటికి వెళ్లేందుకు ఆస్కారం లేకుండా గదిలోనే బందీ అయిపోయారు. కూలర్ ప్లాస్టిక్ మెటీరియల్ అయినందున మంటలు ఎక్కువై, గదిలోని మంచము, బట్టలకు సైతం వ్యాపించి గది నిండా పొగ అలముకున్న పరిస్థితుల్లో బయటికి వెళ్ళేందుకు మరో మార్గం లేక తల్లి కూతుళ్లు కమ్ముకున్న ఆ పొగల్లోనే కొట్టిమిట్టాడుతూ తుది శ్వాస విడిచారు. వీరిద్దరితోపాటు వీరి పెంపుడు కుక్క, గదిలో కమ్మిన కోడి సైతం మృత్యువతపడ్డాయనీ మంథని సీఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సై చంద్రకుమార్ లతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు ఏసీపీ మడత రమేష్ తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 29(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మడగూడెం నుంచి సోమ వారం రాత్రి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గ్రామస్థులు గంగారం సెంటర్లో పట్టుకున్నారు వీటి విలువ సుమారుగా రూలక్ష వరకు ఉండొ చ్చని అంచనా పందెం గ్రామానికి చెందిన ఓ..ఆటోడ్రైవర్ గిరిజనుల నుంచి తక్కువరేటుకు పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి ఇల్లందు రైస్ మిల్లర్లకు రూ30 వరకు విక్రయి స్తున్నట్టు సమాచారం వాహనంతో పాటు డ్రైవర్ వివరాలను స్థానిక ఎస్సై సేకరించినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆసరాగా అల్లం వినోద్ రెడ్డి



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలోని మారేడుగొండ గ్రామానికి చెందిన దాసరి రాజమ్మకు ఆసరాగా విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ఆసరాగా నిలిచారు విజ్ఞన్న యువసేన ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్ అందించారు ఈ సందర్బంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు పై అభిమానంతో సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు మోట పోతుల మొండయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అట్టే సమ్మయ్య,గ్రామ శాఖ కార్యదర్శి దాసరి శంకర్1 వార్డు నాయకుడు చింతల సాగర్ రాజ్ కుమార్ యువజన కాంగ్రెస్ నాయకులు చెరుకుతోట రణధీర్ బుర్ర శ్రీకాంత్ దాసరి రాజయ్య చింతల నాగరాజు దాసరి సాగర్ కమటం రమేష్ లు పాల్గొన్నారు

## లక్ష్యంతో పయనిస్తే లక్ష్య సాధన మీ తోటే ...మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి

**..విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 29 అక్షరం న్యూస్**

విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అన్నారు పెద్దపల్లిలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆగమనం 2కె 24 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని దానికోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహద పడదాం అని అన్నారు పెద్దపల్లి జిల్లాలోని మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎఏసి అక్రిడేషన్ పొందిన కళాశాలగా గుర్తించిందని అభినందించారు రానున్న రోజుల్లో అటానమస్ కాలేజ్ గా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్ ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతికపరంగా విద్యార్థులను ఎంతో అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు దీనికి ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని నిరంతర తపనతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు మరియు పరిశ్రమల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర మరియు అవకాశాలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు ఈ సందర్భంగా బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ఏవో సురేష్ రాజిరెడ్డి ఈఈఈ హెచ్ఓడి డాక్టర్ నటరాజన్ ఈసిఈ హెచ్ఓడి ప్రభాకర్ సిఎస్ఈ హెచ్ఓడి స్వాతి హెచ్%డ%ఎస్ హెచ్ఓడి పద్మిని యంబిఏ హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్ తో పాటు పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్::**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ఓ ఇంటిలో, అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ఇద్దరు మహిళలు శరీరాలు పూర్తిగా కాలిపోయి మృతి చెందగా వారి దహన సంస్కారాల కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కొరకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం,స్ సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం,సీనియర్ నాయకులు కొప్పుల రాంచందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజయ్య, కుంట చక్రవర్తి ,మట్ట రాజ్ కుమార్, సైకిల్ టెక్స్ సమ్మయ్య,బోగ ప్రకాష్, బంక్ మల్లేష్ గౌడ్,ఆరెల్లి మహేందర్,సంతోష్, గాజుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు..

## లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు రికార్డుల పంపిణీ.



నాగర్ కర్నూల్ అక్టోబర్ 29(అక్షరం న్యూస్ )

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర్త దినచర్య రికార్డులను మంగళవారం లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచనా ఆశా కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న అన్ని రకాల సేవలను ఒకే రికార్డులో నమోదు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన రికార్డులను ఒక్కొక్కరికి ఓకె రకపు ఐదు రికార్డ్స్ పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా రికార్డు ఏ విధంగా పూర్తి చేయాలి విధివిధానాలను వారికి తెలిపారు.ఈకార్యక్రమంలో ఆశా నోడల్ పర్సన్ ఎస్.బాలమని,పర్యవేక్షకులు శశికళ,వైద్యులు డాక్టర్ తేజస్విని,డాక్టర్ మేఘనా రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు యాదగిరి,సలీం,నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు,బొజ్జమ్మ, హెలెన్ ,జకీయా,జ్యోతి మంగనూరు,గంగారం లట్టుపల్లి, ఎర్రకుంటతండా ఆరోగ్య ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

పనులు చేయకుండా బిల్లు డ్రా చేసినా కాంట్రాక్టర్లను అరెస్టు చేయాలి లి
పంచాయతీ రాజ్ శాఖ AE ని సస్పెండ్ చేయాలి



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ అక్టోబర్ 29(అక్షరం న్యూస్)
మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల నిరసన కార్యక్రమం కు తరలి వచ్చిన బిఆర్ఎస్ నాయకులుగతంలో మండలం లో అభివృద్ధి పనులు చేసిన బిల్లులు రాక ఇబ్బందులు పడ్డ వారికంటే పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసుకున్న అధికార పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ మండల కేంద్రం లో భారీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఒడిసి ఎమ్మెస్ వైస్ జిల్లా చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం లో మంత్రి సితక్క కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారని. ఇక్కడ ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉంటుందని ప్రజల ఆలోచించాలని పని చేయకుండా బిల్లు డ్రా చేసిన కాంట్రాక్టర్లను రికార్డు చేసిన ఏ ఈ .డి ఈ లను వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు .మాజీ సర్పంచులు .కార్యకర్తలు పాల్గొన్నారు

# మధుమేహ వ్యాధిగ్రస్థులకు పోషకాహారం పంపిణీ



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 29**
: మండలంలోని కోమల్ల గ్రామంలో వేల్పుగొండ లాస్య ఆరవ జన్మదినం సందర్భం గా మధుమేహ వ్యాధిగ్రస్థులకు మంగళవారం పోషక విలువలు కలిగిన గటుక,రాగి, గోదుమ పిండి మూడు కిలోల చొప్పునసుమారు 50 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద కుమార్, మేకల నరేందర్, వేల్పుగొండ నర్సింహులు, మురళి, గజ్వేల్లి తానిషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -29 అక్షరం న్యూస్‌బీ**
రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పీఏసీఎస్ చైర్మన్ పై అవిశ్వాసం.?



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -29(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రమైన ముస్తాబాద్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘము ఛైర్మన్ పదవికి గండం ఎదురుకానున్నట్లుగా తెలుస్తోంది.తెలంగాణ సహకార సంఘల చట్టం 1964నిబంధన 34ఏ ప్రకారం పాలకవర్గం సభ్యులు అవిశ్వాసం దిశగా రంగం సిద్ధం చేస్తున్నట్లుగా విశ్వసనీయత సమాచారం. పాలకవర్గంలోని కొంతమంది మంది డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికల తయారు చేసుకొని మంగళవారం అవిశ్వాస తీర్మానం పత్రాన్ని రాజన్న సిరిసిల్ల సహకార అధికారికి అందజేశారు.గత సీజన్ లో కొనుగోలు చేసిన వరి ధాన్యం కొనుగోలు కోసం అయినా ఖర్చుల కోసం పలుమార్లు అడిగినప్పటికి నిర్లక్ష్య సమాధానం,అని గత నాలుగు సంవత్సరాలనుండి అడిట్ రిపోర్ట్ జరిగిన సర్వ సభ్య సమావేశం లో చదివి చెప్పక పోవడం,హెచ్ ఆర్ పాలసీలో వచ్చిన జీవో నెంబర్ ప్రకారం ఉద్యోగుల ను నియమించడం,నిబంధన కు విరుద్ధం అని తెలిసిన తనకు కావాల్సిన వ్యక్తి నీ సహకార సంఘము లో ఉద్యోగం కోసం పాలక వర్గ సభ్యులపై ఒత్తిడి తేవడం, సర్వ సభ్య సమావేశం సంఘ పరిధిలో ఉన్న గ్రామాల సంఘ సభ్యులకు తెలియజేయక పోవడం పలు అంశాలు తీర్మానపత్రం లో చేర్చి చేర్మెన్ పై అవిశ్వాస తీర్మానం పై సంతకం చేసి 9మంది డైరెక్టర్లు జిల్లా సహకార అధికారికి అందచేసినట్లు సభ్యులు తెలిపారు.పీఏసీఎస్ ఛైర్మన్ పదవీకాలం మరో మూడు నెలలు ఉండగా డైరెక్టర్లలో ఛైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి




**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**లిలినవంబర్ 10 నుంచి వివరాలను ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభం**
**లిలిసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**
**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -29 అక్షరం న్యూస్‌బీ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ , కుల సర్వే) ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా లక్షల మంది జీవితాల్లో మార్పు వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటి నుంచి వివరాల సేకరణ జరగాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయాల్సిన ఇండ్లను గుర్తిస్తూ స్టిక్కర్ అంటించాలని, ప్రతి ఇంటికి నవంబర్ 2 నాటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లకు అవసరమైన సంపూర్ణ సామాగ్రిని అందజేయడం జరుగుతుందని, నవంబర్ 6 నుంచి 15 వరకు సర్వే ప్రక్రియ పూర్తయ్యే విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రతి రోజు 15 నుంచి 25 కుటుంబాల సర్వే జరిగేలా చూడాలని అన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వే నిర్వహించే సమయంలో సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సూపర్ వైజర్ లు వారి పరిధిలో గల 10 మంది ఎన్యుమరేటర్ల సర్వే వివరాలను ఎప్పటికప్పుడు క్రాస్ చెక్ చేస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలలో 10% వివరాలను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేయాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే క్రింద ఏ ప్రాంతానికి ఎప్పుడు వస్తున్నామో ముందుగానే సమాచారం అందించాలని, సర్వే షెడ్యూల్, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు ,రేషన్ కార్డు ,ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని టాం టాం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నవంబర్ 10 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించాలని, ఎన్యుమరేటర్ల, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కలిసి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో కొన్ని వివరాల నమోదులో తప్పులు జరిగాయని, ప్రస్తుతం డేటా ఎంట్రీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ పూర్తి చేసిన తర్వాత డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ల సంతకాలు తీసుకుంటామని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 25 నాటికి ఆన్ లైన్ లో వివరాల నమోదుతో సహ పూర్తి చేయాలని , దీనికి అవసరమైన మ్యాన్ పవర్ , లాప్టాప్ మొదలగు సామాగ్రి అందుబాటులోకి తెస్తామని తెలిపారు.పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం పై పవర్ పాయింట్ ప్రజెంట్ చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య ,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం..తడిసిన ధాన్యం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -29(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలము చిప్పలపల్లి గ్రామం లో మంగళవారం అకాల వర్షం కురిసింది. ఉదయం ఎండ ఉండటంతో రైతులు రోడ్ల వెంబడి, కల్లాల్లో ధాన్యం ఆరబెట్టారు. సాయంత్రం ఒక్కసారిగా వర్షం రావడంతో ధాన్యం తడిసింది. రైతులు తడిసిన ధాన్యాన్ని నీటి నుంచి వేరు చేశారు. కోతలు ప్రారంభం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు.గత 15రోజులు గా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కొనుగోళ్లు ప్రారంభించక పోవడంతో వరి ధాన్యం తడిసి పోయింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వారం రోజులు వర్షం పడకుంటే వడ్లు అమ్ము కునే వారమని రైతులు పేర్కొన్నారు. ఇంకా వర్షం ఎక్కువ పడి వడ్లు తడిస్తే ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి ధాన్యం తడిసి పోవడంతో వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ కొమ్మెట రాజ మల్లు కోరారు .

# ద్విచక్ర వాహనా దొంగకు జైలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -29(అక్షరం న్యూస్ )**
ద్విచక్ర వాహనం ను దొంగతనం చేసిన కేసులో ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ.100 రూపాయ ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ సి హెచ్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. ముస్తాబాద్ లో బకెట్ బిర్యాని హెూటల్ యజమాని తన్నీరు నరేందర్ రావు 2023 సంవత్సరము లో ఆగస్ట్ తేదీ 17 తన హెూటల్ ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీ జరిగిందని ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనంలను దొంగతనం చేసిన పెద్దగుండావెల్లి గ్రామానికి చెందిన పంజా చందు ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. విచారణ అనంతరం అప్పటి ఎస్.ఐ. శేఖర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ కేసు వాదించగా,

కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ.రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఆదేపు దేవేందర్ సాక్షులను ప్రవేశ పెట్టారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితుడు పంజా చందు కి ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ,100 రూపాయలు జరిమానా విధించారు.ముస్తాబాద్ ఎస్ ఐ ఒక ప్రకటన లో తెలిపారు



# ఏరులై పారుతున్న మద్యం..ఇదేనా గ్రమస్వరాజ్యం!



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్29(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాంధ్రప్రదేశ్గా మారిపోయింది రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన బెల్టు షాపులను తిరిగి ఓపెన్ చేయడమే కాదు బహిరంగంగానే వేలంపాటలో దక్కించుకనేందుకు పోటీ పడుతున్న పరిస్థితి నెలకొంది.పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే సంత మార్కెట్లలో సైతం మద్యం దొరుకుతుండటం విశేషం. ఎమ్మెల్యే, స్థానిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో బెల్టు షాపుల కేటాయింపు జరుగుతుండగా క్వార్టర్ ఆటిల్‌కు రూ. 20 నుండి రూ.30 వరకు అధిక ధర వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.మద్యం వ్యాపారులు ఇదే అదునుగా షాపు లైసెన్స్ ఫీజు రాబట్టుకోవడంతో పాటు భారీగా లాభాలు అర్జిస్తుండగా ప్రజల ప్రాణాలు మాత్రం పోయే పరిస్థితి నెలకొంది. విచ్చల విడి మద్యంతో శాంతి భద్రతలు దెబ్బతినే పరిస్థితి నెలకొనగా మహిళలు, పిల్లల ప్రాణాలకు రక్షణేది అని ప్రజలు వాపోతున్న పరిస్థితి నెలకొంది.

# సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

## శ్రీ కృష్ణ యాదవ యువ సేన




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -29(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద నవంబర్ 08 తేదీన సాయంత్రం నిర్వహించనున్న సదర్ సయ్యాట ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ముస్తాబాద్ శ్రీ కృష్ణ యాదవ యువ సేన సభ్యులు కోరారుప్రతి సంవత్సరం యాదవులు సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.యాదవుల సాంస్కృతిక ప్రతీక.. 'సదర్' అని తెలిపారు పాడిపంటలు చక్కగా ఉండాలని గోవులను పూజించి, దున్నపోతులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి విన్యాసాలు నిర్వహిస్తామన్నారు. పోతురాజుల విన్యాసాలు కూ డా ఆకర్షణీయంగా ఉంటాయని అన్నారు. హైదరాబాద్‌కే పరిమితమైన సదర్ పండుగను తొలిసారిగా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అలనాటి సమాజంలో వారి వృత్తే వారికి గుర్తింపు, వారి జీవన విధానంలో భాగమైన పనులే వారి పండుగలు, అవే నేటికీ వారి సాంస్కృతిక ప్రతీకలు. అటువంటివే నేటి సదర్ ఉత్సవాలు. భిన్న సంస్కృతి,సంప్రదాయాలకు నిలయం అని తెలిపారుఈ ఉత్సవానికి యాదవులు, ఉద్యోగ, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

# మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

..... ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -29 అక్షరం న్యూస్**
శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించి పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు.ఉన్నతాధికారులు పలుమార్లు అందించిన సూచనలు ఆదేశాలను పట్టించుకోకుండా , విధులలో చేరమని అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శి ని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# క్యూబా కు సంఘీభావంగా ప్లే కార్డుల ప్రదర్శన

## అమెరికన్ సామ్రాజ్యవాదం క్యూబా పై విధిస్తున్న ఆంక్షలను తొలగించాలి:లి సిఐటి యు



**జ్యోతి నగర్ అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
సిఐటియు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం సీఐటీయూ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో క్యూబాకు సంఘీభావంగా ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. అమెరికాకు సమీపంలోనే ఉన్న సోషలిస్టు క్యూబా దేశం పై అమెరికా అనేక ఆంక్షలు విధిస్తూ, క్యూబా ప్రజలకు నిత్యావసరాలు, మందులు వంటి అందుబాటులో లేకుండా ప్రజలకు అనేక ఇబ్బందులను కల్పిస్తున్నది. ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని పొందకుండా, ఎగుమతులు దిగుమతులు మీద ఆశలు విధిస్తూ, కక్ష సాధింపులకు పాల్పడుతుంది. అంతేకాకుండా ఆ దేశ ప్రభుత్వాన్ని కూల్చడానికి అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నది. అందుకే క్యూబా దేశ ప్రజానీకానికి అండగా సంఘీభావాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని, క్యూబా పై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని, ప్రపంచ శాంతి వర్థిల్లాలని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు ఎన్ బిక్షపతి నాంసాని శంకర్, ఎం రామాచారి, అక్కపాక శంకర్ టి రవీందర్ కేకే రాజయ్య గన్నె రాజయ్య, అశోక్ సంజీవ్ పి రాజేష్ వి శేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక




**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 29 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం 14 వ విడత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ హాజరయ్యారు. మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేపట్టిన పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలో మొత్తం రూ.4,43,33049 కోట్లు ఖర్చు చేయగా, కూలీలకు రూ.3,83,85,092 కోట్లు చెల్లించారు. రూ.59,47,957 సామాగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లు, కొలతల్లో తేడాలు లేకుండా చూసుకోవాలన్నారు. జరిగిన పనుల్లో రూ .60 వేల మిగులుకు సంబంధించి రికార్డులను సమర్పించాలన్నారు. కూలీల పేర్లను హాజరు పట్టికలో ఉన్నట్లుగా ఆన్లైన్లో సరిగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనుల్లో జిల్లాలోనే భీమదేవరపల్లి మండలం ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పుష్పలత, సాగరిక, డిటిసి శ్రీధర్ రావు, ఎస్ఆర్పి కుమార్,ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఐ అండ్ పీఆర్ నూతన కమిషనర్‌కు డబ్ల్యూజేఐ అభినందనలు వినతి పత్రాల అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 అక్షరం న్యూస్**
రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం (ఐ అండ్ పీఆర్) కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరీశ్‌ను వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) రాష్ట్ర కమిటీ అభినందించింది. మంగళవారం సెక్రటేరియట్‌లో ఆయనను కలిసి పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించింది. అక్రిడిటేషన్ కమిటీల్లో, మీడియా అకాడమీలో, ప్రభుత్వం నియమించే వివిధ కమిటీల్లో తమ యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. దేశంలోని 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ యూనియన్ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలను వివరించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను సవరించి, అన్ని జర్నలిస్ట్ సంఘాలకు కమిటీలో స్థానం కల్పించాలని కోరింది. అలాగే చిన్న, మాధ్యమిక పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో, వీడియో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, ప్రతినిధులు క్రాంతి, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఐ అండ్ పీఆర్ జేడీ శ్రీనివాస్‌తో సైతం ఈ బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కూడా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాలు అందజేసింది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 29:**



మండలంలో ని శ్రీమన్నారాయణపురం గ్రామంలో బీఅర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు భాస్కర్ ఇటీవల మరణించగా మంగళవార%శీ%స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శ్రీమన్నారాయణపురం లోని వారి ఇంటికి వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి బీఅర్ ఎస్ పార్టీ తరపున పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ పార్టీ నేతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 29:**
జిల్లాకలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలానికి చెందిన గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలే వెంకట మల్లయ్య,మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మీనారాయణ, కార్యదర్శి కుర్ర రాజు,బాల్నే రాజయ్య,గైని శ్రీనివాస్, పగిడిపల్లి రాజు, రాగిరు కృష్ణ రంగునరసింహులు, పగిడిపల్లి కృష్ణ, ఇల్లందుల బిక్షపతి, సమ్మయ్య,బత్తిని మల్లేష్, చెరుకు మల్లేష్ గీత కార్మికులు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ వల్ల చెలరిగిన మంటల్లో ఊపిరాడక తల్లి కూతుర్ల మృతి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్:**
షార్ట్ సర్క్యూట్ వల్ల చెలరిగిన మంటల్లో ఊపిరాడక తల్లి కూతుర్లు మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో సోమవారం జరిగింది. మంగళవారం గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ముతురాలుల తమ్ముడు కొడుకు తెలిపిన వివరాల ప్రకారం, రామగిరి మండంలోనీ రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లోని ఒక గృహంలో గల ఒక గదిలో అద్దెకు ఉంటున్నా కనకయ్య - కొమురక్క దంపతులు సెంటినరికాలనీలోనీ పలు హొటల్లలో పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ములకలపల్లి గ్రామానికి చెందిన పోచమ్మ తన కూతురు కొమురక్క ఉంటున్నా ఇంటికి వచ్చి ఇద్దరు రాత్రి నిద్రకు ఉపక్రమించగా, రాత్రి 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గది ముఖ ద్వారం దగ్గర ఏర్పాటు చేసుకున్న కూలర్లో మంటలు చెలరేగగా, వారిద్దరూ బయటికి వెళ్లేందుకు ఆస్కారం లేకుండా గదిలోనే బందీ అయిపోయారు. కూలర్ ప్లాస్టిక్ మెటీరియల్ అయినందున మంటలు ఎక్కువై, గదిలోని మంచము, బట్టలకు సైతం వ్యాపించి గది నిండా పొగ అలముకున్న పరిస్థితుల్లో బయటికి వెళ్ళేందుకు మరో మార్గం లేక తల్లి కూతుళ్లు కమ్ముకున్న ఆ పొగల్లోనే కొట్టిమిట్టాడుతూ తుది శ్వాస విడిచారు. వీరిద్దరితోపాటు వీరి పెంపుడు కుక్క, గదిలో కమ్మిన కోడి సైతం మృత్యువతపడ్డాయనీ మంథని సీఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సై చంద్రకుమార్ లతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు ఏసీపీ మడత రమేష్ తెలిపారు.లల



# ముగిసిన టోర్నమెంట్స్, సెలక్షన్స్.

## బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే.





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబరు 29, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎం.జె.పి. విద్యాలయాల టోర్నమెంట్స్, సెలక్షన్స్ సోమవారం రోజు ముగిశాయి. గెలుపొందిన విద్యాలయాల జట్లకు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు బహుమతులను అంద చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,దేహదారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, ముత్యాల రవీందర్. అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, అబ్బయ్య గౌడ్ , వెంకటరమణ రావు,తో పాటు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎం.పీ.టీ.సీ.లు పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ అంగన్వాడీ కేంద్రం లో ఆయుర్వేద డే



చొప్పదండి కరీంనగర్ అక్టోబర్ 29 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం ఆర్నకొండ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున ఆయుర్వేద డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వేణు గోపాల్ఆ రావ్ ఆయుష్ డాక్టర్ ప్రేమ్ సాగర్,ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ,శైలజ,అమృత,మనీషా,సరోజిని ,తల్లులు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు,పిల్లలు తీసుకోవలసిన ఆహారము,జాగ్రత్తలు ఆయుర్వేద మందుల గురించి డాక్టర్ వివరించారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న గొల్ల పెల్లి నరేష్

**-టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జానార్ చేతుల మీదగా అవార్డు ప్రధానం.**




చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 29( అక్షరం న్యూస్ )

కరీం నగర్ జిల్లా చొప్పదండి మండల భూపల పట్నం గ్రామనికి చెందిన సామజిక సేవకులు , లయన్స్ క్లబ్ చొప్ప దండి ఉపాధ్యక్షులు , బ్లడ్ డొనేషన్ మోటి వెటర్ గొల్ల పెల్లి నరేష్ జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. నరేష్ కు తాను చేస్తున్నా వివిధ సమాజ సేవా కార్య క్రమాలను గుర్తించి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ -2024 యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథి తెలంగాణా ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ విసి. సజ్జనార్ ఐ పి ఎస్ , క్లబ్ అధ్యక్షులు జె.బి.బాలు ఆద్వర్యం లో అవార్డును అందించారు. ఈ సందర్బంగా గొల్ల పెల్లి నరేష్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలు గుర్తించి ఈ అవార్డు పొందటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , తనకు సమాజ సేవ లో ముందుండి సపోర్ట్ చేస్తు, ప్రోత్సాహం అందిస్తున్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియశారు.

## క్రీబ్ కో సభ్యునిగా చొప్పదండి పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి ఎన్నిక

**ఉమ్మడి కరీంనగర్ నుంచి అయిదుగురు పీఏసీఎస్ చైర్మన్ లు ఎన్నిక**



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 29( అక్షరం న్యూస్ )

క్రీబ్ కో ఎరువుల కంపెనీ 10 వ రేప్రెజెంటివ్ జనరల్ బాడీ సభ్యులుగా అయిదుగురు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార సంఘాల ఛైర్మన్ లు ఎన్నికైనారు. ఇందులో గంభీరావుపేట ఛైర్మెన్ కొండూరి రవీందర్ రావు , పొరండ్ల ఛైర్మెన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి , అల్మాస్పూర్ ఛైర్మెన్ వుచ్చిడి మోహన్ రెడ్డి , చొప్పదండి ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , కల్లెడ ఛైర్మెన్ అన్నమనేని సందీప్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. వీరిని క్రీబ్ కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య అభినందించారు.

## ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని,కోచ్ రాంరెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ :భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని కోచ్ జివి రామిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అభినందించడం జరిగింది. మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి వీళ్ళందరూ కూడా మోడెం వంశీని కోచ్ రాంరెడ్డిని దగ్గరుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కల్పించడం జరిగింది ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వాసి అయిన వంశీ ఇండియాకు బంగారు పతకాలు తీసుకువచ్చినందుకు వంశీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, భీమవరపు వెంకటరెడ్డి, నవాబు, జివి రామిరెడ్డి, మహంతి వెంకట కృష్ణాజి. భాస్కర్ క్రీడాకారుడు వంశి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం సమస్యలు పరిష్కరించాలని భద్రాచలం

శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది భద్రాచలం పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించాలని చర్ల దుమ్ముగూడెం కేంద్రంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీతారామ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో ప్రభుత్వ వైద్య పోస్టులు భర్తీ చేయాలని భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా లా కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కు నిధులు మంజూరు చేయాలని ఏజెన్సీలో గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే

## క్యూబా పై అమెరికా నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తివేయాలి

**మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు.**



అమెరికా సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ : క్యూబా దేశంపై అమెరికా సామ్రాజవాద పెత్తనంతో నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తివేయాలని అమెరికా విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు తీర్పునిచ్చారు. మంగళవారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్ అమరవీరుల స్థూపాల వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా దేశం సామ్రాజ్యవాద విధానంతో అనేక చిన్నచిన్న దేశాలపై ముఖ్యంగా అమెరికాకు పక్కనే ఉన్న క్యూబా దేశంపై అనేక ఆర్థిక, నిరంకుశ, నిర్బంధాన్ని, ప్రయోగిస్తూ ఆ దేశంలో ఉన్నటువంటి 11 మిలియన్ల ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అక్కడ ఉన్న ప్రభుత్వం సోషలిస్టు ప్రభుత్వం అయినందున ఆ ప్రభుత్వాన్ని ఏదో విధంగా కూల్చాలని దురుద్దేశంతో విద్యుత్ సౌకర్యాలను కూడా లేకుండా దానికి కావలసిన ముడి సరుకులైన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకుంటున్నదని ఈ విధానాన్ని ఈ నెల 28,29 తేదీలలో ఐక్యరాజ్యసమితిలో చర్చకు వస్తున్నందున ప్రపంచంలోని సోషలిస్టు దేశాలు మరియు కార్మిక సంఘాలన్నీ నిరసన తెలియజేసి ఐక్యరాజ్యసమితిలో క్యూబా కు అనుకూలంగా తీర్మానం చేసే విధంగా నిరసన ర్యాలీలు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా రోజు భద్రాచలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని కావున ఇప్పటికైనా అమెరికా ప్రపంచ దేశాలపై పెత్తనాన్ని వదులుకోవాలని ఇ ప్పటికే ఒకపక్క మూడో యుద్ధం వస్తుందా ప్రపంచ దేశాలు భయపడుతున్నందున అనే విధంగా రష్యా ,ఉక్రెయిన్ , యుద్ధం పాలస్తీనా ,ఇజ్రాయిల్ యుద్ధం ఉక్రెన్ని ,ఇజ్రాయిల్ ను ప్రోత్సహిస్తూ వారి దేశంలో తయారయ్యే ఆయుధాలు అన్నిటిని అమ్ముకుంటూ అక్కడ ప్రజల రక్తాన్ని పీల్చే పనిచేస్తున్న అమెరికా విధానాన్ని ఎండగట్టాలని ఇప్పటికైనా భారత ప్రజలు అర్థం చేసుకొని క్యూబాకు అండగా నిలవాలని కరోనా సమయంలో అనేక ప్రపంచ దేశాలకు తమ దేశంలోని డాక్ట ర్లను పంపించి అనేకమంది కరోనా నుండి కాపాడినటువంటి గొప్ప దేశం అని మన భారతదేశానికి రావలసినటువంటి కరోనా వ్యాక్సిన్ కూడా భయపెట్టి మోడీని ఒప్పించి అమెరికా తీసుకువెళ్లిందని దుర్మార్గమైన అమెరికా ఇప్పటికైనా తన విధానాలు మార్చుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి, సిఐటియు పట్టణ నాయకులు బండారు శరత్ బాబు ,వైవి రామారావు, నాగరాజు,ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, సున్నం గంగా, డి సీతాలక్ష్మి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజ శ్రీను , ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు భూపేందర్, పట్టణ సిఐటియు నాయకులు ,జి లక్ష్మణ్, ఎంవి ఎస్ నారాయణ, రత్నం,డి రామకృష్ణ, డి రాఘవయ్య, చంద్ర లీల, పోసి, సుధా, భవాని, అజయ్ కుమార్ ,రాయల రాములు, రాజబాబు, ముత్తయ్య, మురళీకృష్ణ, రవి, రాము, వాసు, బాలాజీ పాల్గొన్నారు

## ఘనంగా గాడి విజయ్ జన్మదిన వేడుకలు

- **సామాజిక సేవతో పాటు విజయ్ 25 సార్లు రక్తదానం చేయడం అభినందనీయం**
- **జన్మదిన వేడుకలో పలువురు సీనియర్ నాయకులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 29 /అక్షరం న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు ఆధ్వర్యంలో భద్రాచలం యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు గాడి విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. గాడి విజయ్ రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవలో కూడా ము ందు ఉండడం అభినందనీయమన్నారు. బ్లడ్ ఆర్గనైజేషన్ నడుపుతూ స్వయంగా 25 సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలవడం విజయ్ గొప్పతనం అన్నారు. భద్రాచలం ప్రజలకు సుపరిచితుడుగా ఉన్న విజయ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, రత్నం రజనీకాంత్, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, చేగొండి శ్రీనివాస్, మామిడి పుల్లారావు, పుల్లగిరి నాగేంద్ర, సతీష్, ప్రవీణ్, అరుణ్, జమిర్, కాపుల శ్రీను, రసమళ్ళ రాము యూత్ మండల నాయకులు ఆకుల వెంకట్, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ఏలురి రాము, రౌతుల శ్రీరామ్, సాయి నాయక్, ప్రభ, తేజ పాల్గొన్నారు....

## నారాయణపురం గ్రామంలో విద్యుత్ శాఖ- పొలం బాట కార్యక్రమం ..



ఖమ్మం/వైరా అక్టోబర్ 26( అక్షరంన్యూస్)

విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ ఆధ్వర్యంలో తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో విద్యుత్ శాఖ- పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడి విద్యుత్ సంబంధించి

సమస్యలు పరిష్కరించారు. ఊరిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ ని చెక్ చేసి లూస్ లైన్లు, సరిచేసి చేయటం జరిగిందని తెలిపారు.మరియు అగ్రికల్చర్ మోటార్లకు %ఝుజ్ఞుఖ్వీశీతీం% పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో లైన్మెన్ , స్థానిక రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతులు కలిగి ఉండాలి

**ఇల్లందు లోని పలు ఆసుపత్రులు, ల్యాబ్ లను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు**



భద్రాద్రి జిల్లా/ ఇల్లందు/ అక్టోబర్.29 /అక్షరం న్యూస్బీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అన్ని రకాల ప్రయివేటు ఆసుపత్రులు , ల్యాబ్ లుఅనుమతులు కలిగి ఉండాలనీ వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్ పలు సూచనలు జారీ చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను, ల్యాబ్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భగా ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యుల, సిబ్బంది యొక్క అర్హతలను పరిశీలించారు. అర్హతలు లేని వారు వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముచ్చర్ల గ్రామంలో మీకోసం పోలీస్




సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/అక్టోబర్ 29(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించి ఎస్ఐ శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మైనర్లకు బైకులు ఇవ్వరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదు మరియు హెల్మెట్ ధరించాలని అన్నారు.గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన.ఏలాంటి సమస్యలు జరిగినా పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర యూనియన్ సభ్యుల సదస్సు కార్యక్రమం



సంగారెడ్డి / జహీరాబాద్ / అక్టోబర్ 29 / అక్షరం న్యూస్

మంగళవారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఝరాసంగం నందు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ వారు సంఘ సభ్యులకు ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు సమావేశములో పాల్గొన్న తుమ్మ ప్రసాద్ జాయింట్ రిజిస్టర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు సంఘ సేవలను స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బర్రెలు, ఆవులు, కోళ్ల ఫామ్, మేకలు గొర్రెలు ఎరువులు విత్తనాలు రైతులు పండించిన ధాన్యాలు ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడం తదితర సేవా లను సంఘం నుండి పొంది సంఘం అభివృద్ధికి మరియు సభ్యులకు సేవలు పరస్పరం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమర్ మరియు అసిస్టెంట్ రిజిస్టర్ పూమ్ సింగ్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ సంఘ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్ సంఘ సెక్రెటరీ నిసారమ్మద్ సంఘ డైరెక్టర్లు మారుతీ రావు పటేల్ బిచ్చగొండ సంగన్న కృష్ణ మరియు జైరాబాద్ సర్కిల్ ఆడిటర్స్ నిర్మల శివలింగ వరప్రసాద్ ఆస్మా నవీన్ కుమార్ పుష్పలత జహీరాబాద్ డివిజన్ సెక్రెటరీ మహబూబ్ జానీ విజయ్ కుమార్ శ్రీశైలం రాములు బసవరాజ్ కిషన్ రెడ్డి ప్రశాంత్ సిరాజ్ మరియు సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు హోరాహోరీగా..... కబడ్డీ పోటీలు





- రెండో రోజు జరిగిన కబడ్డీ పోటీల్లో మహిళల ,పురుషుల మధ్య 26 మ్యాచ్ లు
- పిఎస్ఆర్ ట్రస్ట్ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను తిలకించిన ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ
- పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఊకంటి గోపాలరావు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /అక్టోబర్. 29/ అక్షరం న్యూస్ బీ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చీకటి కార్తిక్ అధ్యక్షతన మూడు రోజులు ప్రకాశం స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండోరోజు కూడా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండో రోజు జరిగిన కబడ్డీ పోటీల్లో 26 మ్యాచ్ లు జరిగాయి. కబడ్డీ పోటీల ప్రారంభానికి ముందు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఊకంటి గోపాలరావు క్రీడాకారులను పరిచయం చేసుకుని , క్రీడాకారులకు అభినందించారు. అనంతరం జరిగిన కబడ్డీ పోటీలను తిలకించేందుకు ప్రజలు ఎగబడ్డారు. 12 మహిళల కబడ్డీ మ్యాచ్ లో నల్గొండ , ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జట్లు గెలుపొందాయి. పురుషుల జట్ల మధ్య జరిగిన 14 మ్యాచ్ లలో మహబూబ్ నగర్, ఖమ్మం, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్ జట్లు గెలిచి తమ సత్తా చటాయి.







# జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యం..

- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకేళ్తాం..
- వారం రోజుల వ్యవధిలో సభ్యత్వాల జారీ పక్రియను పూర్తి చేయాలి..
- ఏకతాటిపైకి వచ్చిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త ప్రకటన..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికి వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యమని ,ఈ లక్ష్యసాధన కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకు సాగాలని మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన మూడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఇప్పటికే ఇళ్ళ స్థలాల పక్రియ అలస్యం అయ్యిందని ,దీపావళీ అనంతరం ఈ పక్రియ మరింత వేగిరపర్చేందుకు మూడు యూనియన్లు స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది.పదవులు ముఖ్యం కాదు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది.ఖమ్మం నగరంలో టి ఎన్ జివో కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు.సుధీర్ఘ చర్చల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు దక్కేందుకు హౌజింగ్ సోసైటితో కలిసి కార్యచరణలోకి దిగాలని సమావేశం అభిప్రాయపడింది.ఇందుకుగాను జిల్లాకు చెందిన డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ తోపాటు రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులను, జిల్లా కలెక్టర్ ను , సంబంధిత అధికారులను మూడు జర్నలిస్ట్ సంఘాల కు చెందిన 9మంది మంది స్టిరింగ్ కమిటి సభ్యులు ,హౌజింగ్ సోసైటి బాధ్యులు ఉమ్మడిగా కలిసి జర్జలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు అందేవిధంగా విన్నతిపత్రాన్ని అందజేసి వారి సంపూర్ణ సహకారాన్ని కోరాలని తీర్మాణించాయి.అక్రిడేషన్ కలిగిఉండి సొసైటి నిర్ణయించిన కాలపరిమితి ఉన్నవారికే హౌజింగ్ సోసైటిలో సభ్యత్వాల రశీదులు ఇవ్వాలని నిర్ణయించాయి.రానున్న వారం రోజుల వ్యవధిలోనే సభ్యత్వాల రశీదుల జారీ పక్రియను పూర్తి చేయాలని మూడు యూనియన్ల ప్రతినిధులు అభిప్రయపడ్డారు. ఇందుకుగాను నవంబర్ 2న మూడు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన సమన్వయ కమిటి సభ్యులు సొసైటి డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించాయి.మూడు యూనియన్లతో ఏర్పాటైన సమన్వయ కమిటి సలహాలు,సూచనలను సొసైటి గౌరవించాలని కూడా తీర్మాణం చేయడం జరిగింది.ఈ సమావేశంలో టియు డబ్ల్యుజె (ఐజెయు) తరుపున ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర ఎలక్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు నర్వనేని వెంకట్రావ్, టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు బి.ఉదయ్ కుమార్ ,టియుజెఎఫ్ (ఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# పసుమర్తి చంద్రరావుని సన్మానించిన సుజాత అభిమాన సంఘం...

ఖమ్మం/ వైరా అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లూరు ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి చంద్రావు ని వారి స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసిన వైరా కల్వ సుజాత అభిమాన సంఘ నాయకులు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగిన పరిణామమని ఎవరు పోటీకి రాకపోవడం అంటే వారి యొక్క నాయకత్వాన్ని, వారి యొక్క సమర్ధతను, ప్రతి ఒక్కరు గౌరవించినట్లని అందరిని కలుపుకొని పోయే వ్యక్తి అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కర్ రావు, తాడికొండ రాము, కొణతం రాజారావు, మైలవరపు శ్రీనివాసరావు, బండారు కృష్ణారావు రాయల నాగేశ్వరరావు,మొరిశెట్టి జనార్ధన్ రావు, గో0డాల రవి, కల్లూరు మండల అధ్యక్షులు చలువాది నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 26 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు పనులు..

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

బోనకల్/రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్లు, భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు 26 కోట్లతో చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం రావి నూతల గ్రామంలో పర్యటించి ఎం.డి.ఆర్. ప్లాన్ నిధులు 26 కోట్ల అంచనా వ్యయంతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వరకు ఆర్ అండ్ బి రహదారి కి.మీ. 0/0 నుండి 11/0 వరకు చేపట్టిన పటిష్ట, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి బోనకల్ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు 26 కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ, పటిష్ట పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, బోనకల్ తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఎంపీడీఓ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి....

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్, సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, మార్గదర్శకాలు, ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.ఈ వీడియో సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు పాల్గొనగా, మధిర తహసీల్దార్ కార్యాలయం నుండి వి.సి. లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, తహసీల్దార్, మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి......

**ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

వరదల కారణంగా దెబ్బతిన్న కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ వరదల కారణంగా దెబ్బతిన్న నేపథ్యంలో 31 గ్రామాలకు ప్రస్తుతం స్థానిక వనరుల నుంచి త్రాగునీరు అందుతుందని, వీరికి త్వరలోనే శుద్ధి చేసిన జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కట్టలేరు మిషన్ భగీరథ పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కు ఉప ముఖ్యమంత్రి సూచించారు. సమీక్ష లో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ దగ్గర నీరు క్లియర్ కాగానే పునరుద్ధరణ పనులు రింగ్ బండ్ వేసి చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. ప్రస్తుతం కట్టలేరు మిషన్ భగీరథ పైప్ లైన్ పరిధిలోని 31 గ్రామాలకు స్థానిక వనరుల నుంచి నీటి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ సదా శివకుమార్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వాణిశ్రీ, డీఈ వెంకటేశ్వర్లు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు మణిశంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి..

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **జిల్లా వ్యాప్తంగా 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు.. మంత్రి**




ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం గోల్ తాండ లోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పత్తి రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందని అన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో పత్తి పండించగా, 18 నుండి 20 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉండాలన్నారు. 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ కొనుగోలు ఏర్పాటుచేసి, మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల 8 నుండి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తి కి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, తేమ శాతం ఉన్న రైతు నుండి అర కిలో తరుగు రూపేణా కట్ చేసిన ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదోడి ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ఏ రైతుకు ఇబ్బంది కల్గవద్దని విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకనూ 13 వేల కోట్ల రుణమాఫీ రాబోయే డిశంబర్ లోగా పూర్తి చేతామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని మంత్రి అన్నారు.

కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికి దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని వచ్చే నెల 1, 2 తేదీల్లో ప్రారంభించనున్నట్లు, మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు, విడతల వారిగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి అన్నారు.

రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు 5 వందల బోనస్ అదనంగా చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ధాన్యం లో తేమ శాతం నిబంధనల మేరకు వచ్చేలా ఒకట్రెండు రోజులు ఇంటివద్దనే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్ ఉంటుందని, ఏ ఇబ్బంది, ఫిర్యాదు ఉన్న ఆ నెంబర్ కి ఫోన్ చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని మంత్రి అన్నారు.

అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం బీరోలు పెద్ద చెరువు కు రూ. 3 కోట్లతో చేపట్టనున్న చెరువు ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా చేపట్టనున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్క్ ఆర్డర్ ప్రకారం పనుల నాణ్యత లో రాజీ లేకుండా, అగ్రిమెంట్ తేదీ లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి.. మంత్రి**
- **తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి...**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు.



ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
- **వ్యవసాయ ఆదాయంతో పాటు మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు..**
- **ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై 2 పాడి పశువులు పంపిణీ..**
- **ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలతో నెలకు 25 కోట్ల సంపాదనకు అవకాశం..**
- **ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర మండల కేంద్రం, సిరిపురంలో పర్యటించారు. సిరిపురంలో 26 కోట్ల అంచనా వ్యయంతో సిరిపురం నుండి నెమలి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాతబడి శిధిలావస్థలో ఉన్న కళాశాల గదులను, లైబ్రరీ, ప్రిన్సిపాల్ రూం లలో వెళ్లి పరిశీలించి ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు ఫోన్ లో మాట్లాడి వెంటనే కళాశాలను సందర్శించి, కంప్లీట్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. లిమధిర రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించి మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి మధిర అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీ సంస్థను ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు. గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించు కున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని అన్నారు.

నాగార్జునసాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజక వర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టు నీరు రావడం వల్ల పంటలు పండిస్తూ, పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా మహిళా డెయిరీను 2013 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్ తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకొని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నా మని అన్నారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందని, ఇటువంటి అనేక ఉదాహరణలు మనందరికీ తెలుసని అన్నారు. కుటుంబం దగ్గర డబ్బులు ఉంటే పిల్లలను మంచి చదువులు చదివిస్తారని, చదువు కున్న పిల్లలు కుటుంబాల స్థితిగతులను పూర్తిగా మారుస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీనీ పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు.

పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్న, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5 మండలాల్లోనీ నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన, పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉప ముఖ్యమంత్రి ఇందిరా మహిళా డెయిరీ గురించే మొదట మాట్లాడారని, వారి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా 3 నెలల కాలంలో గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇంటిలో పాడి పశువుల కారణంగా ఆర్థికంగా నిలదొక్కు కోవడం, మన పిల్లలకు మెరుగైన చదువులు చదివించడం, మెరుగైన జీవనం సాగించడం సాధ్యమవుతుందని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అవసరమైన యంత్రాలు ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రం నుండి మండల కేంద్రంలో ఉన్న బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ కు పాలు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అవి పూర్తయిన తర్వాత ప్రతి మండలం నుంచి దాదాపు 5 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని అన్నారు. 48 గంటల వ్యవధిలో పాడి రైతుల ఖాతాలలో నగదు బదిలీ జరిగేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డీవో, సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు.... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29( అక్షరంన్యూస్)

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం మధిర మండలం మాటూరులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 9 కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు.

రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, పత్తి తేమ శాతంపై అవగాహన కల్పించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మద్దతు ధర కల్పించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి..

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేసిన మంత్రి..**
- **ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన మంత్రి...**




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అధికారం లోకి వచ్చిన రెండు నెలల్లోనే 637 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలనీ, బారుగూడెం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో రూ. 13.50 లక్షల చొప్పున నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు గ్రామంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులు చదువుతున్న బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు కు దీటుగా తీర్చిదిద్దామన్నారు. అన్ని వసతులతో పాటు, ఇంగ్లీష్ మీడియం బోధన చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న చిన్నచూపు పోయేలా టీచర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించాలన్నారు. మీ కుమారుడు, మనవడి చదువుపై ఎలాగైతే శ్రద్ధ తీసుకుంటారో, అలా ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గ ప్రతి మండలానికి ఒక హైస్కూల్ లో పూర్తి స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.

ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగివుంటుందని, ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో ఏర్పాటుచేసినదని, దీని మూడు శాఖలు మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో ఏర్పాటు అవుతాయని, త్వరలో పాలేరులో కూడా దీని శాఖ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం బాలికలకు సైకిళ్ల పంపిణీ చేస్తామని, ఈ సంవత్సరం 7వ త్వరగతి చదివే విద్యార్థిని వచ్చే సంవత్సరం 8వ తరగతిలో చేరగానే సైకిల్ అందజేస్తామని మంత్రి తెలిపారు. ఇంటి దగ్గర అమ్మా, నాన్నలు ఎంతో కష్టపడి చదివిస్తారని, పిల్లలు బాగుగా చదువుకొని, వారి ఆశలు నెరవేర్చాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం రూరల్ మండల ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**
- **దీపావళి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం..**
- **ఎర్రుపాలెం మండలంలో సి.ఆర్.ఆర్ నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు**
- **శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

అభివృద్ధిలో ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఎర్రుపాలెం మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగుమాడు గ్రామంలో 270.15 లక్షలతో ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, లక్ష్మీపురం గ్రామంలో 2 కోట్ల 30 లక్షలతో మామునూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం (వయా లక్ష్మీపురం) వరకు నిర్మించతల పెట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రాజులదేవరపాడు గ్రామంలో 90 లక్షలతో మామునూరు నుండి రాజుల దేవరపాడు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, చొప్పకట్లపాలెం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో చొప్పకట్ల పాలెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లిచొప్పకట్లపాలెం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి ఎర్రుపాలెం మండలం తనకు చాలా ఇష్టమని, ప్రతి సందర్భంలో తాము ఉన్నామని అండగా నిలిచారని, ఈ మండలం సంపూర్ణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో రైతులు, రైతు కూలీలు, విద్యావంతులు, విదేశాలలో సెటిల్ అయిన వారు కూడా ఉన్నారని, అందరూ కలిసి ఉమ్మడి కుటుంబంలో అభివృద్ధి చెందాలని తన తాపత్రయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎర్రుపాలెం అభివృద్ధికి కృషి చేస్తున్నానని, మధిర నుంచి ఎర్రుపాలెం కలిపే రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి, మంజూరు చేసిన రోడ్లు, మంచి నీటి పథకం, కట్టలేరు ప్రాజెక్టు ఆధునీకరణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు మారుమూలగా ఉన్న భవానిపురం , సత్యనారాయణ పురం, కాచారం వంటి గ్రామాలలో కూడా రోడ్లు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం ఇబ్బందిగా ఉండేదని, ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ మార్చి నెల నుండి ఒకటో తారీకు జీతం ఇవ్వడం ప్రారంభించా మని అన్నారు. చేయూత, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ 18 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశామని అన్నారు. దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. పేదలకు ముందస్తుగా ఇండ్లు కేటాయించేందుకు గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడతామని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని, ఎటువంటి లీకేజీలు లేకుండా గ్రూప్ 1, డీఎస్సి వంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. త్వరలో మరో 6 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. గతంలో ఇచ్చిన వడ్డీ లేని రుణాలు పునరుద్ధరించి, సంవత్సరానికి మహిళలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు అందిస్తున్నామని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని, ఈరోజే ఇందిరా మహిళా డెయిరీ లోగో ను సైతం ఆవిష్కరించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ. ఎల్. రాజేందర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉభయ జిల్లాల్లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 29( అక్షరంన్యూస్)



ఖమ్మం: ఎంపీ రామసహాయ%శీ% రఘురా%శీ% రెడ్డి బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత మధ్యాహ్నం 3గంటల నుంచి సాయత్రం 4గంటల వరకు నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని నివాసంలో అ%శీ%దుబాటులో ఉంటారు. ప్రజలు, పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుంటారు. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయల్దేరి వెళతారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపీ హాజరై తిలకిస్తారు.

# సస్పెండ్ చేసిన ఏఈఓ లను వీధుల్లోకి తీసుకోవాలి...

**పూర్తి జీతాలు అందజేయాలని, నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న.. ఏ ఈ ఓ లు.**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ సర్వే చేయడం లేదని నేపంతో రైతు బీమా కారణంగా చూపించి ఏఈఓ లను వ్యవసాయ శాఖ డైరెక్టర్ 80 మంది ఏఈఓ లను అకారణంగా సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ..రైతు బీమా విషయంలో అకారణంగా సస్పెండ్ చేసిన ఏఈఓ లను డిజిటల్ పంట సర్వే మొదలు పెట్టిన వెంటనే విధుల్లోకి తీసుకుంటాం అని చెప్పి వారి సస్పెన్షన్ యెత్తివేయనందున వారిని మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని సస్పెండ్ కి గురి అయిన ఏఈఓ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నందు నల్ల బ్యాడ్జి లను ధరించి , కింద కూర్చొని వీడియో కాన్ఫరెన్స్ నందు నిరసన తెలియజేస్తున్న మధిర మండలం ఏ ఈ ఓ లు గురుమూర్తి, నిఖిత, సుష్మ, వేణు, అమృత, ప్రవల్లిక, అమృత, జిష్ణు, వంశీ తదితరులు పాల్గొన్నారు

# మహిళా ఉద్యోగులకు పని స్థలాల్లో భద్రత కల్పించాలి

**కలకత్తా లో జరిగిన అభయ ఘటనపై దోషులని కఠినంగా శిక్షించాలి**

**భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్.టి.యు**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /అక్టోబర్.29/ అక్షరం న్యూస్‌బీ అభయ కేసు లో సిబిఐ సత్వరమే దర్యాప్తును పూర్తి చేసి న్యాయం చేయాలని, అయోధ్యలో పారిశుధ్య కార్మికులపై జరిగిన అత్యాచారం హత్య లను ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్.టి.యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తి లో మహిళా కార్మికుల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కేరళ ఘటన జరిగి రెండు నెలలు అవుతున్న సిబిఐ విచారణ చేసి సుప్రీంకోర్టు కు ఇచ్చిన తీర్పును నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి తీవ్రంగా ఖండించాలని వారన్నారు. బడులలో, గనులలో, కారా?నాలలో , వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న మహిళ కార్మికుల, ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత న్యాయస్థానాలకు ఉందని వారన్నారు. ఎన్నో వేధింపులతో అవమానాలతో పనులను చేస్తున్న కార్మికులని అత్యాచారాలు, హత్యలతో పెట్రేగిపోతున్న వ్యవస్థపై కఠినమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆర్జికార్ ఆస్పత్రిలో జరిగిన ఘటనలో ఎవరెవరి హస్తము ఉందో మొత్తం సమాజానికి తెలిసినా, ఒక తాగుబోతు కుర్రోడిని ఆ కేసులో ఇరికించి చేతులు దులుపుకోవాలని ఆ ప్రభుత్వం, న్యాయస్థానాలు సిబిఐ భావిస్తుంది. ఇప్పుడిప్పుడే మహిళలు స్వతంత్రంగా పనులు చేసుకొని జీవించడానికి బయటకు వస్తున్న తరుణంలో హిందూ మతోన్మాద ప్రభుత్వం వారిని బయటకు రానివ్వకుండా ఇలాంటి ఘటన ప్రోత్సహించడం కోసం చూస్తుందని వారు అన్నారు. తక్షణమే కలకత్తా లో జరిగిన అభయ ఘటనపై దోషులని కఠినంగా శిక్షించాలి, పని స్థలాలలో కార్మికులకు ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, సిబిఐ విచారణ తక్షణమే పూర్తి చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, రామకృష్ణ, సంధ్య,లక్ష్మి, నాగలక్ష్మి, కరుణ, వెంకన్న, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...



తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వారాల అజయ్ కోరారు.

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 29 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ ముందుగా దీపావళి శుభాకాంక్షలు ఈ దీపావళి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని రైతులంతా సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకుంటున్నాము కానీ పండగ వాతావరణ హడావుడిలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టపాసులు కాల్చే సమయంలో కొనే సమయంలో పెద్దలు దగ్గరుండి చూసుకోవాలని కోరుచున్నాను టపాసులు కొనే సమయంలో పాటించవలసిన తగు జాగ్రత్తలు

1)ఓపెన్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన దుకాణాలలో మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని తెలియజేస్తున్నాను2) చిన్నపిల్లలను తీసుకొని ఒత్తిడిగా ఉండే దుకాణాలకు వెళ్లక పోవడమే ఉత్తమం3) టపాసులు కాల్చే సమయంలో దగ్గర గడ్డివాములు,పురిళ్ళు,కు తగు దూరం పాటించండి4) పిల్లలు టపాసులు కాల్చే దగ్గర అవసరమైనన్ని నీళ్లు దగ్గరలో ఉంచుకోండి5) పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు దగ్గరుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులువారాల అజయ్ కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609